# వరదముంపులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం







## గ్రంథాలయ పునరుద్ధరణకై చేయూతనివ్వండి.








మహాశయులారా!

మహనీయుడు సుందరయ్య గారి స్మృతి చిహ్నంగా ప్రతిష్టాత్మకమయిన సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆవిర్భవించింది. అందులోని అమూల్య గ్రంథాలయం ఆగస్టు 24న వచ్చిన అనూహ్యమయిన వరదలో మునిగి పోయింది. అపురూపగ్రంథ సంపదకు ముప్పు వాటిల్లింది.

## సుందరయ్య గ్రంథాలయం విశిష్టత

సుందరయ్య గారి పదివేల గ్రంథాలతో తెలుగు విభాగం ప్రారంభమయింది. ఆ తర్వాత ఆరుద్ర, దాశరథి లాంటి అనేక మంది ప్రముఖులు సేకరించి భద్రపరచిన అరుదయిన సాహిత్య సంపదంతా వచ్చి జతకూడింది. అనేక పురాతన గ్రంథాలతో పాటు 75 వేల పుస్తకాలు, భారతి నుండి మిసిమి వరకు 25 రకాల సాహిత్య పత్రికలకు చెందిన మొత్తం సంచికలు, సావనీర్లు, ప్రత్యేక సంచికలు, విలువయిన వ్రాత ప్రతులతో తెలుగు జాతి సాంస్కృతిక వారసత్వానికి నిలయంగా సుందరయ్య గ్రంథాలయం విలసిల్లింది. పరిశోధకులకు యిది ఒక ప్రధాన వనరుగా తోడ్పడుతోంది.

వుర్దూ విభాగంలో 26 వేల గ్రంథాలు, 60 వేల మేగజైన్స్, జర్నల్స్ మరియు పీరియాడికల్స్ వున్నాయి. జీవిత చరిత్రలు, నాజమ్‌లు, మాస్‌నవీలు, ప్రపంచంలో మరెక్కడా లేనన్ని దాస్తానులు అందులో మనకు కనిపిస్తాయి. నిజామ్‌నవాబు స్వదస్తూరితోవున్న కవితలు, పెయింటింగ్స్, గాలిబ్, యిక్బాలుల పూర్తి రచనలు, అనేక రిపోర్టులు, వుర్దూ, అరబిక్, పర్షియన్ భాషలలో వేలాది వ్రాత ప్రతులు వున్నాయి. కాబట్టే దక్షిణాసియాలో యింతకు మించిన వుర్దూ కలెక్షన్ లేదని బి.బి.సి రిపోర్టర్ పేర్కొన్నారు.

ఇదంతా చాలా అరుదయిన సాహిత్యం, విలువయిన సాంస్కృతిక సంపద. యెంత పెట్టి కొందామన్నా దొరికేది కాదు. అదంతా మొన్నటి వరదల్లో మునిగి పోయింది. పదినిమిషాల్లో భరించ లేని విషాదాన్ని మిగిల్చింది. జరిగిన నష్టాన్ని తలుచు కుంటూ కుమిలి పోవడం కాకుండా తక్షణం దాన్ని కాపాడే ప్రయత్నం ప్రారంభించాము.

## విదేశీ సంస్థల తోడ్పాటు

వుర్దూ విభాగం ద్వారా మనతో సంబంధం యేర్పడిన పది ప్రసిద్ధ అమెరికన్ యూనివర్సిటీలు మరియు సంస్థల కన్సార్టియం వెంటనే స్పందించింది. వారు వివిధ దేశాల్లోని నిపుణులను సంప్రదించి, సేకరించిన సాంకేతిక సలహాలు, సూచనలు మనకు వెంటనే అందించారు. నిపుణులను పంపిస్తున్నారు. ఆర్థిక వనరులను సేకరించే ప్రయత్నంలో కూడా వారున్నారు. అందుకోసం వెబ్‌సైట్ http://dsal.uchicago.edu/flood/ ను ప్రారంభించారు.

వారిసలహాప్రకారంపుస్తకాలన్నిటినీ -20 డిగ్రీల వద్ద 5నెలల పాటు కోల్డ్ స్టోరేజిలో వుంచాలి. వందలాది మంది వలంటీర్లు ఆరు రోజులు అహోరాత్రులు శ్రమించి లక్షకు పైగా వున్న పుస్తకాలను కోల్డ్ స్టోరేజికి తరలించారు.

గ్రంథాలపరిరక్షణ కోల్డ్ స్టోరేజికి పంపడంతోనే పూర్తి కాలేదు. హైవాక్యూమ్ ఛాంబర్స్, డీహ్యుమిడి





ఫైయర్స్ మరియు డ్రైయర్స్‌నుపయోగించి ప్రతిపుస్తకాన్ని పునర్వినియోగంలోకి తేవాలి. వాటన్నిటిని మైక్రో ఫిల్మ్ చేయాలి. కోల్డ్ స్టోరేజికే నెలకు లక్షకుపైగా అద్దె చెల్లించాలి. మైక్రోఫిల్మింగ్ చాలా ఖర్చుతో కూడుకున్నపని. యీప్రక్రియలన్నీ పూర్తి చేసి గ్రంథాలయాన్ని అన్ని హంగులతో పునఃప్రారంభించడానికి 50 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని అమెరికన్ నిపుణుల అంచనా.

## వితరణ శీలురకు విజ్ఞాపన

విజ్ఞాన కేంద్రం యింతగా అభివృద్ధికావడానికి మూలకారణం మీ అందరి సహాయ, సహకారాలే. అనుకోని వుపద్రవం ముంచుకొచ్చిన యీక్లిష్ట సమయంలో మరోసారి మీరంతా వుదారంగా స్పందించాలని మనవి చేస్తున్నాం. ఆర్థిక సహాయం అందించి గ్రంథాలయాన్ని మళ్ళీ సర్వ సమగ్రంగా తీర్చిదిద్దేందుకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

మీ విరాళాలను సుందరయ్య గ్రంథాలయ సంస్థ పేరిట పంపవలసిందిగా కోరుతున్నాము. యిందుకు ఆదాయపు పన్ను మినహాయింపు కూడావుంది. గ్రంథాలయ పునఃప్రాభవానికి శాయశక్తులా కృషిచేస్తామని వినమ్రంగా విన్నవించు కుంటున్నాము.

**లావు బాలగంగాధరరావు**
అధ్యక్షులు
**సుందరయ్య గ్రంథాలయ సంస్థ**










# సుందరయ్య గ్రంథాలయ సంస్థ

బాగ్‌లింగంపల్లి హైదరాబాదు - 500 044

PH : 7667543

FORWARD-040-6573393 - OCTO, 2K